BHARATH SAMACHAR DIGITAL

19, డిసెంబర్ 2025, శుక్రవారం భారత్ సమాచార్

# పొలం దున్నుతూ మృత్యుఒడిలోకి..



**భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: పొలం దమ్ము చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన నెల్లికుదురు మండలం బంజరలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నెల్లికుదురుకు చెందిన హెచ్చు యాకయ్య (42) తన అత్తగారి ఊరైన శ్రీరామగిరిలో నివాసం ఉంటున్నాడు. గురువారం బంజర గ్రామానికి చెందిన చిర్ర మోహన్ రెడ్డికి చెందిన ట్రాక్టర్‌ను నడుపుతూ దమ్ము చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.**

**నియంత్రణ కోల్పోయిన ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో యాకయ్య దాని కింద పడి మరణించాడు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి ఆధారమైన యజమాని మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.**

© 2025 Bharath Samachar